RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 337 | గురువారం 19 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందే వస్తే తనకూ సంతోషమే

డ్రగ్స్ కేసు త్వరితగతిన విచారించడానికే ప్రత్యేక దర్యాప్తు

ఎంపీ పుట్టా మహేశ్‌కి స్టేషన్ బెయిల్ వ్యవహారంలో తమ ప్రమేయం లేదు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

# 2029లో జమిలి ఎన్నికలు





## తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్

తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా మూసీ నది ప్రాజెక్ట్‌పై తీవ్ర చర్చ జరిగింది. మూసీ పేరిట దోపిడీ జరుగుతోందంటూ సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. 'మూసీ ప్రాజెక్టుకు మేం వ్యతిరేకం కాదు.. ప్రాజెక్ట్ పేరుతో జరుగుతున్న దోపిడీకి మాత్రమే వ్యతిరేకం. ఆ దోపిడీకి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు.

వార్త 2లో



## రజనీని బాధ పెట్టాలనే ఉద్దేశం ఏ మాత్రం లేదు.. టీవీకే నేత క్షమాపణలు..

సూపర్‌స్టార్ రజనీకాంత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన టీవీకే పార్టీ జనరల్ సెక్రటరీ అదవ్ అర్జున తాజాగా క్షమాపణలు చెప్పారు. రజనీని బాధ పెట్టాలనే ఉద్దేశం తనకు ఏమాత్రం లేదని, ఆ వివాదం చాలా విచారం కలిగించిందని అన్నారు. బుధవారం చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన అర్జున.. రజనీపై తన వ్యాఖ్యల గురించి స్పందించారు.

వార్త 2లో



## ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌కు ఇజ్రాయెల్ వార్నింగ్

### ప్రచార ఆర్భాటాలు చేసి వదిలేసే

# ప్రభుత్వం మాది కాదు





తెలంగాణ శాసనసభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. మూసీ ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క( స్పందించారు. మురికి కూపంలో జీవిస్తున్న ప్రజల జీవన స్థితి గతులను మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. సామాజిక బాధ్యతతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పుకొచ్చారు. 'అక్కడి ప్రజల జీవితాలు మారొద్దని మీరు కోరుకుంటున్నారా. మూసీ అభివృద్ధి జరగవద్దని మీరు చెబుతున్నారా. ప్రతిదానికి అడ్డుపడుతున్నారు. పేదవాళ్లు పేదవాళ్లుగానే ఉండాలని కోరుకుంటున్నారా? మురికి కూపంలో ఉండేవారు అక్కడే ఉండాలని కోరుకుంటున్నారా. సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వండి. మీలాగా ప్రచార ఆర్భాటాలు చేసి వదిలేసే ప్రభుత్వం కాదు మాది' అంటూ కేటీఆర్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

వార్త 2లో

### రింగ్ మాస్టర్లుగా

# అధికారులు..

## కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



ప్రభుత్వ అధికారులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని సర్కస్‌లా నడిపిస్తున్నారని.. అధికారులు రింగ్ మాస్టర్లుగా తయారయ్యారని అన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అధికారి, ఐఏఎస్ నర్సింహారెడ్డి.. కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వార్త 2లో

## ఇకపై ఆ ఇంక్రిమెంట్ రద్దు.. టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం

హైదరాబాద్,

: ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బిగ్ షాక్ ఇచ్చింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద ఇచ్చే స్పెషల్ ఇంక్రిమెంట్‌ను రద్దు చేస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ బోర్డు తీర్మానం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. ఇకపై ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి.. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నా ఈ ప్రత్యేక ఇంక్రి మెంట్ ఇవ్వబోమని యాజమాన్యం స్పష్టం చేసింది.



ఈ మేరకు టీజీఎస్ఆర్టీసీ సర్క్యులర్ జారీ చేసింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద స్పెషల్ క్యాజువల్ లీవ్ మాత్రమే కొనసాగుతుందని తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

### రష్యా నుంచి చైనాకు

# చమురు ట్యాంకర్..

## భారత్ దిశగా మళ్లిన అక్వాటైటాన్



వార్త 2లో

చైనాకు తరలిస్తున్న రష్యా చమురు ట్యాంకర్ అక్వాటైటాన్ భారత్ వైపు మళ్లింది. దక్షిణ చైనా సముద్ర జలాల్లో అది భారత్ దిశ వైపు తిరిగింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, భారత ప్రభుత్వం దేశంలో చమురు సంక్షోభం లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రష్యా నుంచి భారత్ దిగుమతులను పెంచింది.



## ఢిల్లీలో ఎదురుపడిన సీఎం రేవంత్ రెడ్డి, వైసీపీ నాయకురాలు రోజా

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా ఢిల్లీలో ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారు షేక్ హ్యాండ్ ఇచ్చుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. అదే సమయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసేందుకు రోజా పార్లమెంటు భవనానికి వచ్చారు. ఈ సందర్భంగా ఇరువురు తారసపడ్డారు.రోజాను పలకరించిన రేవంత్ రెడ్డి, యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. రేవంత్ రెడ్డితో వెంట ఉన్న నాయకులు ఏదో ప్రశ్నించగా, తాను పని మీద వచ్చానని ఆమె సమాధానం చెప్పారు. ఆ తర్వాత రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని రోజా పలకరించారు.

### ఇరాన్‌కు భారత్

# మానవతా సాయం

వార్త 2లో

అమెరికా-ఇజ్రాయెల్ దాడులతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌కు భారత్ మానవతా దృక్పథంతో అండగా నిలిచింది. యుద్ధం కారణంగా మందుల కొరతతో అల్లాడుతున్న ఆ దేశానికి అత్యవసర వైద్య సామాగ్రితో కూడిన తొలి విడత సాయాన్ని అందించింది. ఈ సహాయం ఇరాన్‌కు చేరినట్లు ఆ దేశ ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించింది. కష్టకాలంలో ఆదుకున్నం దుకు భారత ప్రజలకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసింది.



# 2029లో జమిలి ఎన్నికలు

## చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందే వస్తే తనకూ సంతోషమే

## డ్రగ్స్ కేసు త్వరితగతిన విచారించడానికే ప్రత్యేక దర్యాప్తు

## ఎంపీ పుట్టా మహేశ్‌కి స్టేషన్ బెయిల్ వ్యవహారంలో తమ ప్రమేయం లేదు

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి



మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో ఎంపీ పుట్టా మహేశ్‌కి స్టేషన్ బెయిల్ వ్యవహారంలో తమ ప్రమేయం లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ డ్రగ్స్ కేసు త్వరితగతిన విచారించడానికే ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. 2028లో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగవన్నారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ఆయన జోస్యం చెప్పారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందే వస్తే తనకూ సంతోషమేనని పేర్కొన్నారు. అంతకముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభకు ఇటీవల ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని వారికి పరిచయం చేశారు. ఈ పర్యటనలో రేవంత్‌తో పాటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.

# ప్రచార ఆర్భాటాలు చేసి వదిలేసే ప్రభుత్వం మాది కాదు

## డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ శాసనసభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. మూసీ ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క( స్పందించారు. మురికి కూపంలో జీవిస్తున్న ప్రజల జీవన స్థితి గతులను మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. సామాజిక బాధ్యతతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పుకొచ్చారు. 'అక్కడి ప్రజల జీవితాలు మారొద్దని మీరు కోరుకుంటున్నారా. మూసీ అభివృద్ధి జరగవద్దని మీరు చెబుతున్నారా. ప్రతిదానికి అడ్డుపడుతున్నారు. పేదవాళ్లు పేదవాళ్లుగానే ఉండాలని కోరుకుంటున్నారా? మురికి కూపంలో ఉండేవారు అక్కడే ఉండాలని కోరుకుంటున్నారా. సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వండి. మీలాగా ప్రచార ఆర్భాటాలు చేసి వదిలేసే ప్రభుత్వం కాదు మాది' అంటూ కేటీఆర్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

### ఆ జీవోనే అమలు చేస్తున్నాం: మంత్రి శ్రీధర్ బాబు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు బీఏసీలో చెప్పిన విషయాన్ని వారి సభ్యులకు కూడా చెప్పాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఒక ప్రశ్నపైనే సభా సమయాన్ని వృధా చేయొద్దన్నారు. మూసీ ప్రాజెక్ట్ డీపీఆర్‌ను యుద్ధ ప్రాతిపదికన తాము సిద్ధం చేయలేదని తెలిపారు. 2024 డిసెంబర్‌లో డీపీఆర్ తయారీ కోసం మెయిన్ హార్ట్ కంపెనీకి బాధ్యత అప్పగించామన్నారు. ఫిబ్రవరి 2026లో డీపీఆర్ సిద్ధమైందని చెప్పారు. 50 మీటర్ల బఫర్ జోన్ ఉండాలని 2016లో గత బీఆర్ఎస్ ప్రభుత్వమే జీవో ఇచ్చిందని.. ఆ జీవోనే తాము అమలు చేస్తున్నామని తెలిపారు. వచ్చే బోర్డ్ మీటింగ్‌లో ఏడీబీ నుంచి అప్రూవల్ వస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఆ సంస్థ ఇవ్వకపోతే మరో సంస్థ ఇస్తుందన్నారు. మెయిన్ హార్ట్ కంపెనీ అనేక పనులు చేసిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన ఏ పనినీ తాము ఆపలేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

### మూసీని మురికి కూపంగా మార్చిందే కాంగ్రెస్: కేటీఆర్

మూసీ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏ ప్రశ్నకు కూడా మంత్రి సంతృప్తికరమైన సమాధానం చెప్పలేదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్ని దశల్లో అభివృద్ధి జరుగుతుందో చెప్పలేదన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తోందని అన్నారు. మూసీని మురికి కూపంగా మార్చిందే కాంగ్రెస్ అంటూ కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

# రింగ్ మాస్టర్లుగా అధికారులు.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రభుత్వ అధికారులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని సర్కస్‌లా నడిపిస్తున్నారని.. అధికారులు రింగ్ మాస్టర్లుగా తయారయ్యారని అన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అధికారి, ఐఏఎస్ నర్సింహారెడ్డి.. కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మూసీ ప్రాజెక్ట్‌ను ఆరు నూరైనా పూర్తి చేసి తీరుతామని అనడానికి నువ్వెవరివి?' అని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ప్రభుత్వాన్ని తప్పుడు పనులకు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. 'కుక్క తోకను ఊపట్లేదు.. తోకే కుక్కను ఊపుతున్నట్లుంది అధికారులు, మంత్రుల తీరు' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంకా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై విరుచుకు పడ్డారు. 57 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని భట్టి సభలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 'అది నిజమని నిరూపిస్తే రాజీనామా చేస్తాను.. నేను ఇప్పటికీ ఆ మాటకు కట్టుబడి ఉన్నాను' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్‌పై సభలో మంత్రి పచ్చి అబద్ధాలు మాట్లాడారని మండిపడ్డారు. మూసీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీపీఆర్‌ను అసెంబ్లీలో పెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా మూసీ నది ప్రాజెక్ట్‌పై తీవ్ర చర్చ జరిగింది. మూసీ పేరిట దోపిడీ జరుగుతోందంటూ సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. 'మూసీ ప్రాజెక్టుకు మేం వ్యతిరేకం కాదు.. ప్రాజెక్ట్ పేరుతో జరుగుతున్న దోపిడీకి మాత్రమే వ్యతిరేకం. ఆ దోపిడీకి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాం' అని కేటీఆర్ స్పష్టం చేశారు. డీపీఆర్ లేదని ఎండీ చెప్పారని, కానీ ప్రభుత్వం ఉందని చెబుతోందని ఆరోపించారు. పేదవాళ్లపై ప్రేమను ఒలకబోస్తున్నారని మాజీ మంత్రి అన్నారు. వెలుగుమట్లలో పేదల ఇళ్లను కూల్చేశారంటూ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. 'డీపీఆర్ తయారైందని ఎండీ నరసింహారెడ్డి స్పష్టంగా చెప్పారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. మూసీపై బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదు' అని మంత్రి ఆరోపించారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. 'వెలుగుమట్లపై సమగ్రంగా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వెలుగుమట్లపై దమ్ముంటే చర్చకు రావాలి' అంటూ సవాలు విసిరారు. అసలు విషయాలన్నీ తెలిస్తే కేటీఆర్ సభలో కూర్చోవడానికి కూడా సిగ్గుపడాల్సిన పరిస్థితి వస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలు చేశారు.

# రజనీని బాధ పెట్టాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు.. టీవీకే నేత క్షమాపణలు..

సూపర్‌స్టార్ రజనీకాంత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన టీవీకే పార్టీ జనరల్ సెక్రటరీ అదవ్ అర్జున తాజాగా క్షమాపణలు చెప్పారు. రజనీని బాధ పెట్టాలనే ఉద్దేశం తనకు ఏమాత్రం లేదని, ఆ వివాదం చాలా విచారం కలిగించిందని అన్నారు. బుధవారం చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన అర్జున.. రజనీపై తన వ్యాఖ్యల గురించి స్పందించారు. 'నా నాయకుడు (విజయ్)కు నాయకుడైన రజనీకాంత్‌ను కించపరచాలనే ఉద్దేశం నాకు ఏమాత్రం లేదు. అది డీఎంకే కుట్ర అని మాత్రమే చెప్పాను. రజనీ నా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకుని ఉండొచ్చు. నా వ్యాఖ్యలు ఆయనకు బాధ కలిగించాయని అర్థమవుతోంది. కానీ, అక్కడ నా ఉద్దేశం అది కాదు. ఈ వివాదం నాకు చాలా విచారం కలిగించింది' అని అదవ్ అర్జున అన్నారు. ఇటీవల అర్జున ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. రజనీ రాజకీయ ప్రవేశం చేయాలనుకున్న సమయంలో డీఎంకే నేతలు ఆయనపై బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. అలాంటి ఒత్తిళ్లకు విజయ్ తలొగ్గరని అన్నారు.

# ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌కు ఇజ్రాయెల్ వార్నింగ్

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్, ఇజ్రాయెల్ - అమెరికా మధ్య యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ దేశాల పరస్పర దాడులతో గల్ఫ్ ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. మరోవైపు ఇరుదేశాలు పరస్పర హెచ్చరికలు సైతం చేసుకుంటున్నాయి. తాజాగా ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ ఆయతుల్లా మొజ్తాబా ఖమేనీ ఎక్కడ ఉన్నా వెంబడించి అంతం చేస్తామని ఇజ్రాయెల్ గట్టి వార్నింగ్ ఇచ్చింది. తమ దేశానికి ముప్పుగా ఉన్నవారు ఎప్పుడూ తమ టార్గెట్‌లోనే ఉంటారని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ స్పష్టం చేసింది. అయితే ప్రస్తుతం ఖమేనీ ఎక్కడున్నారనే సమాచారం తమ వద్ద లేదని ఐడీఎఫ్ ప్రతినిధి ఎఫీ డెఫ్రిన్ సమాధానం ఇచ్చారు. అంతర్జాతీయ మీడియాతో ఐడీఎఫ్ అధికారి డెఫ్రిన్ మాట్లాడుతూ..' ఖమేని ఎక్కడ ఉన్నారు అనే దానిపై మాకు ప్రస్తుతం సమాచారం లేదు. కానీ మా దేశానికి ప్రమాదకరమైన వారిని నిర్మూలించడం మాత్రం ఆపం. మాకు వ్యతిరేకంగా పనిచేసేవారు మా నుంచి తప్పించుకోలేరు. వారు ఎక్కడదాక్కున్నా వెంబడించి.. అంతం చేస్తాం. అయితే ఎప్పుడు, ఎక్కడ అనేది మేము ఇప్పుడే కచ్చితంగా చెప్పలేకపోవచ్చు. కానీ, మా టార్గెట్ మాత్రం మిస్ కాదు' అని అన్నారు. మరోవైపు, దాడుల్లో గాయపడిన ఖమేనీని చికిత్స కోసం రష్యాకు తరలించినట్లు వచ్చిన వార్తలను టెహ్రాన్ ఖండించింది. ఇరాన్ నేతలకు పారిపోవాల్సిన, షెల్టర్లలో దాక్కోవాల్సిన అవసరం లేదని, వారు ప్రజల మధ్యే ఉంటారని రష్యాలో ఇరాన్ రాయబారి కాజెమ్ జలాలీ 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు.

# రష్యా నుంచి చైనాకు చమురు ట్యాంకర్..

### భారత్ దిశగా మళ్లిన అక్వాటైటాన్

చైనాకు తరలిస్తున్న రష్యా చమురు ట్యాంకర్ అక్వాటైటాన్ భారత్ వైపు మళ్లింది. దక్షిణ చైనా సముద్ర జలాల్లో అది భారత్ దిశ వైపు తిరిగింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, భారత ప్రభుత్వం దేశంలో చమురు సంక్షోభం లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రష్యా నుంచి భారత్ దిగుమతులను పెంచింది. ఈ క్రమంలో అక్వాటైటాన్ ట్యాంకర్ మార్చి 21న కర్ణాటకలోని న్యూమంగళూరుకు చేరుకోనుంది. ఈ ఏడాది జనవరి చివరలో బాల్టిక్ సీ పోర్టులో ఈ ట్యాంకర్‌లోకి చమురు లోడ్ అయింది. ఈ నౌక వాస్తవానికి చైనాలోని రిజావో పోర్టుకు వెళ్లాల్సి ఉంది. యుద్ధం నేపథ్యంలో రష్యా చమురును కొనుగోలు చేయాలని భారత్ నిర్ణయించిన నేపథ్యంలో, ఇప్పుడు దిగుమతులు పెరిగాయి. ఈ నేపథ్యంలో భారత రిఫైనరీలు రష్యా నుంచి 30 మిలియన్ల బ్యారెళ్ల చమురును కొనుగోలు చేశాయి. జపాన్, దక్షిణ కొరియా దేశాలు కూడా రష్యా చమురు దిగుమతులను పెంచడంతో ధరలు పెరిగే అవకాశం ఉంది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి చమురు ట్యాంకర్లు సహా 90 నౌకలు హర్ముజ్ జలసంధిని దాటాయి. ఈ నౌకలన్నీ తమ ట్రాకింగ్ వ్యవస్థలను ఆపేసి, డార్క్ మోడ్‌లో పాశ్చాత్య దేశాల ఆంక్షలను దాటుకుని హర్ముజ్ మీదుగా ప్రయాణించాయి.

# ఇరాన్‌కు భారత్ మానవతా సాయం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

అమెరికా-ఇజ్రాయెల్ దాడులతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌కు భారత్ మానవతా దృక్పథంతో అండగా నిలిచింది. యుద్ధం కారణంగా మందుల కొరతతో అల్లాడుతున్న ఆ దేశానికి అత్యవసర వైద్య సామాగ్రితో కూడిన తొలి విడత సాయాన్ని అందించింది. ఈ సహాయం ఇరాన్‌కు చేరినట్లు ఆ దేశ ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించింది. కష్టకాలంలో ఆదుకున్నం దుకు భారత ప్రజలకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసింది. ఫిబ్రవరి 28 నుంచి కొనసాగుతున్న దాడుల వల్ల ఇరాన్‌లో తీవ్రమైన మానవతా సంక్షోభం నెలకొంది. వేలాది మంది పౌరులు గాయపడగా, ఆసుపత్రుల్లో అత్యవసర మందులకు తీవ్ర కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో స్పందించిన భారత్, తొలి విడత వైద్య సామాగ్రిని పంపింది. ఈ సహాయాన్ని అక్కడి 'ఇరానియన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ' అందుకుంది. ఈ విషయాన్ని న్యూఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయం బుధవారం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. "భారత ప్రజలు పంపిన తొలి విడత వైద్య సాయం ఇరానియన్ రెడ్ క్రెసెంట్ సొసైటీకి చేరింది.




దయార్ద్ర హృదయులైన భారత ప్రజలకు మా హృదయపూర్వక ధన్యవాదాలు" అని పేర్కొంది. ఇరాన్‌లోని పౌరులకు మానవతా సాయం అందించే విషయంపై చర్చలు జరుపుతున్నట్లు భారత విదేశాంగ శాఖ కొద్ది రోజుల క్రితమే ప్రకటించింది. ఆ చర్చలు ఫలించి, ఇప్పుడు సాయం చేరడం గమనార్హం. భారత్‌తో పాటు చైనా, అజర్‌బైజాన్, రష్యా వంటి దేశాలు కూడా ఇరాన్‌కు సహాయాన్ని అందిస్తున్నాయి. యుద్ధం కారణంగా చిక్కుకుపోయిన భారతీయులను సురక్షితంగా తరలించేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

# ఈవీ ఛార్జింగ్ పేలి భవనానికి మంటలు.. ఇండోర్‌లో ఏడుగురి సజీవ దహనం..

ఇంటర్నెట్ డెస్క్:అన్వేషనేత్రం ప్రతినిధి

ఇంటి బయట ఛార్జింగ్ కు పెట్టిన ఓ ఎలక్ట్రిక్ వాహనం(ఈవీ) పేలడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించి, ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు సజీవ దహనమయ్యారు. ఈ విషాద ఘటన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మృతుల్లో 12 ఏళ్ల బాలిక కూడా ఉండటం అందరినీ కలచివేసింది. పోలీసుల కథనం ప్రకారం.. బృజేశ్వరి అనెక్స్ ప్రాంతంలోని ఓ మూడంతస్తుల నివాస భవనం బయట పార్క్ చేసిన ఎలక్ట్రిక్ కారుకు తెల్లవారుజామున 3:30 నుంచి 4 గంటల మధ్య ఛార్జింగ్ పెట్టారు. ఒక్కసారిగా ఆ ఛార్జింగ్ పాయింట్ వద్ద భారీ శబ్దంతో పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే ఆ మంటలు భవనం మొత్తానికి వ్యాపించాయి. అదే సమయంలో ఇంట్లో నిల్వ ఉంచిన సుమారు 10 గ్యాస్ సిలిండర్లు ఒకదాని తర్వాత ఒకటి పేలడంతో మంటల తీవ్రత ఊహించని స్థాయికి చేరింది. ఈ ప్రమాదం జరిగినప్పుడు కుటుంబ సభ్యులందరూ గాఢ నిద్రలో ఉన్నారు. అగ్నిప్రమాదం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో భవనానికి ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎలక్ట్రానిక్ లాకింగ్ సిస్టమ్ మొరాయించింది. దీంతో తలుపులు తెరుచుకోక బాధితులు బయటపడలేకపోయారు. లోపలే చిక్కుకుని పొగతో ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. ఈ భవనం యజమాని మనోజ్ పుగాలియా పాలిమర్ వ్యాపారి కావడంతో ఇంట్లో పాలిమర్ మెటీరియల్ నిల్వ చేశారని, దాని వల్ల మంటలు వేగంగా వ్యాపించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై మధ్యప్రదేశ్ మంత్రి కైలాష్ విజయ్ వర్గీయ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నివాస ప్రాంతాల్లో ఈవీ ఛార్జింగ్‌కు సంబంధించి నిపుణుల కమిటీతో విచారణ జరిపి, కొత్త మార్గదర్శకాలు రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు.

# అతడు బలహీనుడు, వెళ్లిపోవడం మంచిదే!..

## కౌంటర్ టెర్రరిజం చీఫ్ రాజీనామాపై ట్రంప్ వ్యాఖ్యలు

"అతడొక బలహీనుడు, యుద్ధ వ్యూహాల విషయంలో పనికిరాడు! అలాంటి వ్యక్తి వైదొలగడం దేశానికి మంచిదే!" అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. తన ప్రభుత్వంలో అత్యంత కీలకమైన కౌంటర్ టెర్రరిజం చీఫ్ జో కెంట్ రాజీనామాపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ తీవ్ర వ్యాఖ్యలతో అమెరికా ప్రభుత్వంలో ఇరాన్ విధానాలపై నెలకొన్న అంతర్గత పోరు ఒక్కసారిగా బట్టబయలైంది. పశ్చిమాసియాలో ఇరాన్‌తో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ట్రంప్ సర్కార్ అనుసరిస్తున్న దూకుడు విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ జో కెంట్ తన పదవికి రాజీనామా సమర్పించారు. ఇరాన్‌పై దాడులు, ఆ దాడుల్లో అమాయక పౌరుల మరణాలు, ప్రాంతీయ అస్థిరత వంటి అంశాలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు వైట్‌హౌస్ వర్గాల కథనం. వ్యూహాత్మక విభేదాలు తారస్థాయికి చేరడంతోనే ఆయన ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

### ట్రంప్ నిప్పులు..

ఒక కీలక అధికారి రాజీనామాపై సంయమనం పాటించాల్సింది పోయి, ట్రంప్ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. "జో కెంట్ రాజీనామాను నేను స్వాగతిస్తున్నాను. దేశ భద్రత విషయంలో మెతక వైఖరి అవలంబించే వారికి నా ప్రభుత్వంలో స్థానం లేదు. కఠిన నిర్ణయాలు తీసుకునే ధైర్యశాలురే నాకు కావాలి. కెంట్ వంటి వారు ఇక్కడ సరిపోరు. అతడు వెళ్లిపోవడం చాలా మంచిదైంది" అని ట్రంప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. సొంత అధికారిపై అధ్యక్షుడే ఈ స్థాయిలో విమర్శలు చేయడం అమెరికా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

### బయటపడ్డ భిన్నాభిప్రాయాలు..

ఈ రాజీనామా, ఆ తర్వాత ట్రంప్ వ్యాఖ్యలతో ఇరాన్ విషయంలో వైట్‌హౌస్‌కు, భద్రతా, నిఘా వర్గాలకు మధ్య తీవ్రమైన అగాధం ఏర్పడినట్లు స్పష్టమవుతోంది. క్షేత్రస్థాయి వాస్తవాలను, భవిష్యత్ పర్యవసానాలను భద్రతా అధికారులు వివరిస్తుంటే, రాజకీయ ప్రయోజనాల కోసం దూకుడుగా ముందుకు వెళ్లాలని ట్రంప్ యంత్రాంగం భావిస్తోందనడానికి ఈ ఘటనే నిదర్శనం. అయితే, తన దూకుడు తగ్గించే ప్రసక్తే లేదని, ఇరాన్‌కు తగిన గుణపాఠం చెప్పి తీరుతామని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఈ పరిణామం అమెరికా అంతర్గత రాజకీయాల్లోనే కాకుండా, మధ్యప్రాచ్య భౌగోళిక రాజకీయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.



# ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు మంత్రి



శ్రీమతి కొండా సురేఖ గారు ఉగాదిశుభాకాంక్షలు తెలిపారు..!!

శ్రీ పరభావ నామ సంవత్సరాన్ని సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలుకుదామని మంత్రి పిలుపునిచ్చారు..!! చాలా రుచులతో తయారయ్యే ఉగాది పచ్చడిలో తీపి చేదు రుచులు ఉన్నట్లే జీవితంలో సుఖాలు కష్టాలు సహజమని మంత్రి పేర్కొన్నారు..!! కొత్త తెలుగు సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ప్రతి కుటుంబ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని మంత్రి కొండా సురేఖ గారు ఆకాంక్షించారు..!!

# దళిత సామాజిక ఉద్యమకారుడు కుర్ర మహేష్ అన్న గారికి కన్నీటి వీడ్కోలు తెలిపిన దళితరత్న కోంద్ర ఎల్లయ్య మాదిగ:-

ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రం గుమ్మనూరు ప్రాంతానికి చెందిన గత 30 సం. రాలుగ దళిత సామాజిక ఉద్యమాలలో తనదైన శైలిలో అహర్నిశలు శ్రమించి నిరంతరం దళిత జాతి



అభివృద్ధి కొరకు ఎన్నో పోరాటాలు నిర్వహించి దళితులకు రాజ్యాధికారం కావాలనే డా.బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయ సాధనలో అడుగులు వేస్తు తన చివరి శ్వాస వరకు దళిత జాతి కొరకు తపించిన గొప్ప వ్యక్తి కుర్ర మహేష్ గారు ఈ రోజు ది: 18.03.2026 న ఉదయం 10:00 గం.లకు గుండెపోటుతో అకాల మరణం చెందినారు. వారి మరణం మహబూబాబాద్ జిల్లా దళితులందరికీ తీరని లోటని వారి మరణం పట్ల వీ<కా జిల్లా కమిటీ పక్షాన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ. శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. వారి భౌతికాశయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించినాము. వారి కుటుంబానికి సంతాపం తెలిపిన వారిలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,వీ<కా జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య, అఖిలపక్ష జీ.గా.జ కో. కన్వీనర్ మైస శ్రీనివాస్, నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పులి శ్రీను, దేవి ఉపేందర్, మహజన మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి జ౬.రాధ,సంధ్య, శివరాత్రి ఎల్లమ్మ,గుళ్ళ సమ్మయ్య,మిడతపల్లి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు,
మీ సామాజిక ఉద్యమ నేత
దళితరత్న కోంద్ర ఎల్లయ్య
వీ<కా జాతీయ కార్యదర్శి
డా.బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహిత మహబూబాబాద్

# నూతన సెల్ చైర్మన్ గారితో ఆసంపెల్లి నరేష్//

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ౦ఎ సెల్ చైర్మన్ గా, పదవి బాధ్యతలు స్వీకరించిన మానకొండూర్ శాసనసభ్యులు గౌ, "శ్రీ, డా" కవ్వంపల్లి సత్య నారాయణ గారిని, వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చెన్నూర్ నియోజకవర్గ ౦ఎ సెల్ చైర్మన్ ఆసంపెల్లి నరేష్ గారు
మీ
ఆసంపెల్లి నరేష్
చెన్నూర్ నియోజకవర్గ సెల్ చైర్మన్



# మతసామరస్యానికి నిదర్శనం ఇఫ్తార్ విందు...!!..రాష్ట్ర మంత్రి కొండా సురేఖ..

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ..!!
## ..రంజాన్ చాలా గొప్ప పండుగ..
## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు..!!

అన్వేషనేత్రం ప్రతినిధి

















రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతికలని రాష్ట్రమంత్రి కొండా సురేఖ గారు తెలిపారు..!! రంజాన్ పండుగని పురస్కరించుకొని వరంగల్ ఎల్బీనగర్ లోని-గా1 క్లాసిక్ కన్వెన్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్సీ శ్రీ కొండా మురళీధర్ రావు గారు రాష్ట్ర అటవీపర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్షలతో ఉన్న ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించారు..!! అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులమంతా సోదర భావంతో ఉండాలని అన్నారు. ముస్లిం సోదర సోదరిమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు..!! రాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ముఖ్యంగా పలు రంగాల్లో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగుతుందని మంత్రి అన్నారు ..!! ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అన్ని వర్గాలముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని మంత్రి కొండా సురేఖ అన్నారు..!! ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ డాక్టర్ శ్రీ సత్య శారద గారు ఆర్డీవో శ్రీమతి సుమ, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు టౌన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు కాంటెస్టెడ్ కార్పొరేటర్లు కొండా యువసేన అధ్యక్షులు కొండా యువసేన నాయకులు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు కొండా అభిమానులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు సోషల్ మీడియా మిత్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..!!

# కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం



బిదళిత ఎమ్మెల్యే మందుల సామేలు గారిని అవమానపరిస్తే
ఊరుకునే ప్రసక్తే లేదని
హెచ్చరికబి
మందుల సామేల్ గారికి క్షమాపణ చెప్పకపోతే
కరీంనగర్ లో విధ్వాసం సృష్టిస్తాం అని
ఆగ్రహం వ్యక్తం చేసిన

యాదాద్రి భువనగిరి జిల్లా
కాంగ్రెస్ పార్టీ ఎల్ ఉపాధ్యక్షుడు
మందుల వెంకటేష్



ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ గారి ఆదేశాల మేరకు ఈరోజు హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ ఇన్చార్జి రావూరి విజయభాస్కర్ మాదిగ గారి ఆధ్వర్యంలో ఈనెల 30వ తారీకు జరగబోయే నిరాహారదీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్మిక శాఖ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ గారు మరియు ఎంఆర్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ గారు పాల్గొని మాట్లాడుతూ. ఈనెల 30వ తారీకు హైదరాబాద్ లో గలఇందిరా పార్కు వద్ద జరగబోయే నిరాహార దీక్షను ఎమ్మార్పీఎస్ నాయకులు అందరూ జయప్రదం చేయాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని మరియు చేవెళ్ల డిక్లరేషన్ లో మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎస్సీలకు ఎలక్షన్లలో అంబేద్కర్ అభయ హస్తం స్కీం కింద 12 లక్షలు రూపాయలు ఇచ్చిన హామీని వెంటనే కార్యరూపం దాల్చాలని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబ్బ రమేష్ మాదిగ గారు. ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి గారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు (యువసేన) బచ్చలకూరి నాగరాజు మాదిగ గారు. రాష్ట్ర కార్యదర్శి మిద్దె వెంకటయ్య గారు. జిల్లా నాయకులు పెద్ద పంగు కాటమయ్య గారు జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు గారు. హుజూర్నగర్ టౌన్ ప్రెసిడెంట్ కష్టాల రవీందర్ గారు. మొదలగువారు పాల్గొన్నారు


# శ్రీ పరాభవ నామ సంవత్సరం" శుభాకాంక్షలు! ??

ఈ ఉగాది పర్వదినాన, మన సాంప్రదాయాలను గౌరవిస్తూ కొత్త ఆశయాలతో ముందడుగు వేద్దాం. తీపి, వగరు, చేదుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిలాగే, జీవితంలోని ప్రతి అనుభవాన్ని చిరునవ్వుతో స్వీకరిద్దాం. మీకు, మీ కుటుంబ సభ్యులకు ఉగాది శుభాకాంక్షలు!

గుడిపాటి సైదులు బాబు
మిర్యాలగూడ




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం..**

# 'సమున్నత' విద్య!




**యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ప్రతిపాదించిన అభ్యాస ఫలితాల ఆధారిత పాఠ్య ప్రణాళిక ముసాయిదా (ఎల్ఒసిఎఫ్) విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిలోకి చొరబడటమే తప్ప వేరేమీ కాదు. ప్రముఖ విద్యావేత్త, చరిత్రకారిణి రొమిలా థాపర్ వ్యాఖ్యానించినట్టు ఎల్ఒసిఎఫ్ విద్య నాణ్యతను పలుచన చేయడాన్ని సూచిస్తుంది. ఈ ముసాయిదా, ఉన్నత విద్యలో విద్యార్థులను ప్రశ్నలు %-% జవాబుల ఫార్మాట్లకే పరిమితం చేస్తుందని, విద్యార్థుల్లో క్లిష్టమైన ప్రశ్నలను లేవనెత్తడాన్ని ప్రోత్సహించడానికి బదులుగా బట్టీపట్టే విధానంగా మార్చే ప్రమాదం ఉందని ఆమె చేసిన హెచ్చరికను ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలి. ఏం బోధించాలి.. ఏం పరిశోధించాలి అనే నిర్ణయాలు ఆయా యూనివర్సిటీలదే తప్ప ప్రభుత్వమో లేదా మరేదైనా సంస్థ పైనుండి పెత్తనం చేస్తామనడం తగదు. ప్రతి విభాగంలోనూ ఏం బోధించాలి, ఎలా బోధించాలి అనేది ఆయా యూనివర్సిటీ సిలబస్, కరిక్యులమ్ వంటివాటిపై ఆధారపడి ఉంటుంది తప్ప ప్రభుత్వం నిర్దేశించకూడదు. అవి విద్యా రంగ నిపుణులు, అత్యాధునిక జ్ఞానం కలిగిన వారికి సంబంధించినవే కానీ పాలనా వ్యవహారాల్లో తలమునకలైవుండే రాజకీయ నేతలకు కాదు. అకడమీషియన్లు చేయాల్సిన పనులు బ్యూరోక్రాట్లు లేదా పొలిటీషియన్లు చేయాలనుకోవడం మూర?త్వమే అవుతుంది. ఇలాంటి సందర్భాల్లో ఎవరికైనా చిన్నప్పుడు చదువుకున్న 'కుక్క-గాడిద' కథ గుర్తుకొస్తుంది. యుజిసి ముసాయిదా పత్రంలో, 'ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్'పై స్పష్టత లేకపోవడం, విద్యాపరమైన భాగం లేకపోవడం అభ్యంతరకరమైన విషయం.**

ఈ భావన ఏమిటో వివరించేందుకు సరైన నిర్వచనం లేదా విశ్లేషణాత్మక ఫ్రేమ్‌వర్క్ కూడా లేదని విద్యావేత్తలు చెబుతున్నారు. పైపెచ్చు 'ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్'ను హిందూ సహకార అంశం అన్న భావనను యుజిసి ముందుకు తేవడం దారుణం. ఇటువంటి అంశాలపై విధానపరమైన ముసాయిదాలను విశ్వవిద్యాలయాలకు పంపేటపుడు విద్యావిషయక ప్రాధాన్యతే కీలకమైనదిగా ఉండాలి. అలా కాకుండా ఒక భావజాలాన్ని బలవంతంగా రుద్దేందుకు యత్నించడం అధికార దుర్వినియోగమే అవుతుంది. సింధు లోయ నాగరికత సహా భారత దేశ చరిత్ర, రెండు శతాబ్దాలపాటు వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం సాగిన మహోద్యమం గురించిన అంశాలు ఎన్నో వున్నాయి. చరిత్ర, సంస్కృతి మాత్రమేగాక యావత్ విద్యావిషయక అంశాలపై శాస్త్రీయత ప్రాతిపదికగా పరిశోధనలు, విశ్లేషణలూ జరగాలి. అందుకు విశ్వవిద్యాలయాలు అత్యున్నత స్థాయి వేదికలు కావాలి. అక్కడ విశ్వవ్యాపితమైన లౌకిక భావనలు పరిఢవిల్లాలి తప్ప అవి సంకుచితత్వంతో కునారిల్లరాదు. ఉన్నత విద్యా రంగంలో భారత్ ఎన్నో మైలురాళ్లను దాటింది. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే అభివృద్ధి చేసిన ఐఐటిలు ప్రపంచ ఖ్యాతిని ఆర్జించాయి. వైద్య పరిశోధనలో ఎయిమ్స్ ప్రముఖమైన సంస్థ. నాటి ఆర్యభట్టు నుండి ఈనాటి ఇస్రో వరకు భారత ఖ్యాతి దిగంతాలు వ్యాపించినదే! వివిధ రాష్ట్రాలలోని అనేక విశ్వవిద్యాలయాలు పేరెన్నికగన్నాయి. విద్యా నైపుణ్యాలను వృద్ధిగావించడమే పరమావధిగా నడుస్తున్న ఉన్నత విద్యా రంగంలో జోక్యం చేసుకోవడానికి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గవర్నర్ల ద్వారా సకల ప్రయత్నాలూ చేస్తోంది. వివిధ రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సెలర్ల హోదాలో గవర్నర్లు అటువంటి కుట్రలకు పాల్పడడం జగమెరిగిన సత్యం. ఉన్నత విద్యారంగాన్ని మతతత్వ పూరితం చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాల్లో భాగంగానే యుజిసి తాజాగా ఎల్ఒసిఎఫ్ ముసాయిదాను రాష్ట్రాలకు పంపింది. విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిలోకి చొరబడే ప్రయత్నాలను విద్యార్థులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, ఈ రంగంలోని వారంతా ఒక్కటై తిప్పికొట్టాలి. విశ్వవిద్యాలయాలను, ఉన్నత విద్యను సమున్నతంగా నిలపడమే లక్ష్యంగా ఈ ప్రక్రియ సాగాలి.

# సింగరేణికి మరో ఆరు గనులు!



**హైదరాబాద్,**

సింగరేణి సంస్థ ప్రారంభించిన కొత్త గనులు ఉత్పత్తిలో దూసుకుపోతున్నాయి. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ప్రారంభించిన నాలుగు గనుల నుంచి సంస్థ 22 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. దీంట్లో ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ నుంచి 10 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగా..అలాగే కొత్తగూడెంలోని వీకే ఓసీ నుంచి 6.5 మిలియన్ టన్నులు, ఇల్లందులోని జేకే ఓసీ నుంచి 3.5 మిలియన్ టన్నులు, మంచిర్యాల జిల్లాలోని గోలేటీ ఓపెన్‌కాస్ట్ నుంచి 3 మిలియన్ టన్నుల చొప్పున బొగ్గును ఉత్పత్తిచేసింది. ఉత్పత్తిని పెంచుకోవడం కోసం కొత్తగా ఆరు బ్లాక్‌లను కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. వీటిలో చెన్నూరు సౌత్‌బ్లాక్, చింతగూడెం, వెంకటాపూర్, కోయగూడెం సహా మరో రెండు కోల్‌బ్లాక్‌లు ఉన్నాయి. ఈ ఆరు బ్లాక్‌లతో మరో 500 మిలియన్ టన్నుల బొగ్గును అధికంగా ఉత్పత్తి చేయవచ్చని సంస్థ అంచనావేసింది. ప్రస్తుతం రోజుకు 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తుండగా, ఈ ఆరు బ్లాక్‌లతో 100 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని సంస్థ సీఎండీ ఎన్ బలరాం ధీమాను వ్యక్తంచేశారు.

# చెన్నై షాపింగ్ మాల్‌లో ధమాకా ఆఫర్లు

**హైదరాబాద్,**

: ప్రముఖ దుస్తుల విక్రయ సంస్థ చెన్నై షాపింగ్ మాల్.. దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకొని ట్రిపుల్ ధమాకా ఆఫర్లను ప్రకటించింది. జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో రూ.1,051 నుంచి రూ.2,625 లోపు ధర కలిగిన రెడీమేడ్ వస్త్రాల కొనుగోలుపై 6.25 శాతం తగ్గింపును ఇస్తున్నది. దీంతోపాటు ట్రిపుల్ ధమాకాలో భాగంగా స్పాట్‌గిఫ్ట్స్, కాంబో ఆఫర్లు, డిస్కౌంట్ కూడా అందిస్తున్నది. ఈ పండుగ వేళ మహిళలు, పురుషులతోపాటు అన్ని వయస్సు కలిగిన వారికి లక్షల డిజైన్ల వస్త్రాలను తగ్గింపు ధరతో విక్రయిస్తున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించింది.

# తీసుకున్నది 8,100 కోట్లు.. ఇచ్చేది 2,400 కోట్లే..

## కాంగ్రెస్ నేత కంపెనీకి 5,700 కోట్ల రుణ మాఫీ!

**హైదరాబాద్,**

గాయత్రి ప్రాజెక్ట్స్ బెయిలౌట్‌తో బీజేపీ-కాంగ్రెస్ బంధం మరోసారి బట్టబయలైంది. అధికారం ఎవరిదైనా అంతిమంగా మనదే రాజ్యం అన్నట్టు ఈ సంప్రదాయ రాజకీయ ప్రత్యర్థుల మధ్య లోపాయికారి ఒప్పందాలు నడుస్తున్నాయి. ఓ కాంగ్రెస్ సీనియర్ నేత ప్రమోట్ చేస్తున్న గాయత్రి ప్రాజెక్ట్స్.. బ్యాంకులకు రూ.8,100 కోట్లు బకాయిపడి చేతులెత్తేసింది. ఈ లోన్లను వసూలు చేసుకునేందుకు నానా తంటాలు పడిన బ్యాంకర్లు.. చేసేదేమీ లేక న్యాయ పోరాటానికీ దిగారు. ఏండ్లు గడిచాక మేము ఇంతే ఇవ్వగలమని యాజమాన్యం చెప్పడం.. అదే మహాభాగ్యం అన్నట్టు బ్యాంకులు అంగీకరించడం.. చకచకా జరిగిపోయాయి. చివరకు చూస్తే బ్యాంకులకు వాటిల్లిన నష్టం రూ.5,700 కోట్లు. సామాన్యులు పైసా ఎగ్గొట్టినా ఊరుకోని బ్యాంకర్లు.. చిన్న-సన్నకారు రైతులకు రూపాయి రుణాన్ని కూడా మాఫీ చేయని అదే బ్యాంకర్లు.. కార్పొరేట్లకు మాత్రం వేల కోట్ల రుణాలను వదిలేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పెద్దలు చేష్టలుడిగే చూస్తున్నారు.

### ఇదీ సంగతి..

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణ బకాయిల సెటిల్మెంట్‌కు గత వారం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్‌టీ) హైదరాబాద్ ధర్మాసనం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థలైన కెనరా, బీవోబీ, పీఎన్‌బీ తదితర బ్యాంకుల నుంచి గాయత్రి ప్రాజెక్ట్స్ రూ.8,100 కోట్ల లోన్లు తీసుకుని ఎగవేసింది. కెనరా బ్యాంక్ రుణం వాటానే 24 శాతానికి సమానం. తర్వాత బీవోబీ (18%), పీఎన్‌బీ, ఐడీబీఐ బ్యాంక్ (11% చొప్పున)లున్నాయి. కాగా, రూ.2,400 కోట్ల వన్-టైం సెటిల్మెంట్ ప్లాన్‌తో ప్రమోటర్లు ముందుకు రాగా, దీనికి 97 శాతం బ్యాంకర్లు అంగీకరించారు. దీంతో చెల్లింపులకు ఎన్సీఎల్‌టీ 90 రోజుల గడువిస్తూ కేసును సెటిల్ చేసేసింది. రికవరీ రేటు 30 శాతమే.

### అమ్ముడుపోని ఆస్తులు

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణాలు తీసుకున్నప్పుడు బ్యాంకుల వద్ద తనఖా పెట్టిన ఆస్తుల్ని కొనేవారే కరువయ్యారు. 2022 నవంబర్ నుంచి 2023 డిసెంబర్ వరకు బయ్యర్ కోసం బ్యాంకులు అన్వేషించినా ఫలితం శూన్యం. 2024 జనవరిలో తనఖా పెట్టిన ఆస్తుల విక్రయానికి బ్యాంకులు సిద్ధమవగా, రూ.474 కోట్లతో ప్రభుత్వ రంగ నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ముందుకొచ్చింది. అయితే ఈ ఆఫర్‌ను బ్యాంకులు తిరస్కరించాయి. చివరకు బ్యాంకులు, గాయత్రి ప్రాజెక్ట్స్ ప్రమోటర్ల మధ్య సంప్రదింపులు సఫలం అవగా, రుణ చెల్లింపుల్లో భాగంగా తనఖా పెట్టిన దాదాపు 13 ఆస్తుల్లో ఏడింటిని అమ్మేందుకు గాయత్రి ప్రాజెక్ట్స్‌కు బ్యాంకులు అప్పగిస్తున్నాయి. ఇక రీ-పేమెంట్ ప్లాన్ కింద ప్రమోటర్ల నుంచి బ్యాంకులకు రూ.750 కోట్లు రానున్నాయి. మరో రూ.450 కోట్లు కంపెనీకున్న ఆర్బిట్రేషన్ క్లెయిముల బకాయిల ద్వారా రానుండగా, బ్యాంకుల వద్ద ఇప్పటికే రూ.160 కోట్లను డిపాజిట్, గ్యారంటీ కమీషన్లుగా గాయత్రి ప్రాజెక్ట్స్ పెట్టింది. ఆస్తుల అమ్మకం, మదుపరుల నుంచి నిధుల సమీకరణల ద్వారా మిగతా నగదు చెల్లింపులు (రూ.1,040 కోట్లు) జరుగనున్నాయి.

### మోదీ సర్కారు హయాంలో..

2015లోనే గాయత్రి ప్రాజెక్ట్స్‌ను ఆర్థిక, న్యాయపరమైన ఇబ్బందులు చుట్టుముట్టినట్టు చెప్తున్నారు. అయినప్పటికీ అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న ఆ సంస్థకు మోదీ సర్కారు పెద్ద ఎత్తున వివిధ రంగాల్లో ప్రాజెక్టులను కట్టబెట్టడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ అవినీతిపై గట్టిగా ఆరోపణలు చేసే బీజేపీ అగ్ర నేతలు.. తమకు అనుకూలంగా ఉంటే పార్టీలకతీతంగా మైత్రిని కొనసాగిస్తామని చెప్పకనే చెప్పారు. అయితే కేంద్రం తీసుకున్న అడ్డగోలు నిర్ణయాలు.. పలు కీలక ప్రాజెక్టులకు అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితుల్ని తెచ్చిపెట్టాయి. ఇందుకు ఉదాహరణగా హైదరాబాద్‌లోని ఉప్పల్-నారపల్లి ఫ్లైఓవర్‌నే చెప్పుకోవచ్చు. జాతీయ రహదారి 163పై చేపట్టిన ఈ నిర్మాణం బాధ్యతల్ని 2018లో రూ.425 కోట్లకు గాయత్రి గెల్చుకున్నది. కానీ మధ్యలోనే ఆగిపోయింది. దీనిపై సర్వత్రా విమర్శలు వస్తున్నా.. కాంట్రాక్టర్‌ను మార్చాలని డిమాండ్లున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా ఈ ఏడాది మే నెలలో ఫ్లైఓవర్‌ను 10 నెలల్లో పూర్తి చేస్తామంటూ పరోక్షంగా గాయత్రీకి సంబంధిత కేంద్ర మంత్రి మద్దతివ్వడం విశేషం. ఇలా దివాలా తీసిన సంస్థకు ఎన్‌హెచ్ఏఐ నుంచి అనేక ప్రాజెక్టులు వచ్చాయి. అంతేగాక ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో పలు నీటిపారుదల ప్రాజెక్టులనూ మోదీ సర్కారు అందించింది. కేవలం ఆరేండ్లలోనే రూ.20వేల కోట్లకుపైగా ప్రాజెక్టులను సొంతంగా, ఆయా సంస్థలతో కలిసి గాయత్రీ ప్రాజెక్ట్స్ సంస్థ పొందింది.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# రేపటి నుంచి బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

## విజయవాడలో పిఎంతో సిఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభం

అమరావతి బ్యూరో : దేశ వ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్కు అధికారికంగా శనివారం నుంచి ప్రారంభం కానుంది. తద్వారా బిఎస్ఎన్ఎల్ సేవల్లో అంతరాయాలు తొలగనున్నాయి. దేశ వ్యాప్తంగా 4జి నెట్‌వర్కు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనుండగా, రాష్ట్రంలో ఈ సేవలను సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు కె రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి విజయవాడలో ప్రారంభించనున్నారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర అధికారులు విజయవాడలో ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ హాలులో శనివారం ఉదయం 9:30 గంటలకు ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్సు ద్వారా నిర్వహించే ప్రారంభోత్సవ సభలో సిఎం చంద్రబాబు పాల్గొంటారని టెలికాం రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్ ఎం శేషాచలం తెలిపారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 4జి నెట్‌వర్కు సేవలను రూపొందించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 92,600 సరికొత్త స్థలాల్లో రూ.37,000 కోట్ల వ్యయంతో టవర్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు 4జి సేవలను విస్తరించనున్నట్టు తెలిపారు. 100 గ్రామాల్లోని సేవలను ప్రధాన మంత్రి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించనున్నారని వివరించారు. రాష్ట్రంలో 5,985 ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో 1,232 టవర్స్ ఏర్పాటు చేశారని వివరించారు. 2,641 మారుమూల గ్రామాలకు కూడా 4జి సేవలను విస్తరించినట్టు ఆయన తెలిపారు.



# మాట తప్పను..మడమ తిప్పను.. అదే నా మార్గం..!




**ఆప్పుడు ఆ రాజన్న..ఇప్పుడు ఈ రాజన్న..**

అదే మార్గం..అదే తీరు..
శి10:13ుావీ, 3/18/2026రి +శీశ్రీశ్రీఖ ఘఎవంష్ట్ర: లిమాట తప్పను..మడమ తిప్పను..అంటే మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ఏదయితే అమీ ఇచ్చిండో తన సొంత డబ్బులు అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతి ఇంటి గడప తట్టి కులాలకు మతాలకు అన్ని వర్గాలకు నాయ్యం చేసే గొప్ప మనస్సున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
అదే ఆయన మార్గం..!
ఆప్పుడు ఆ రాజన్న..ఇప్పుడు ఈ రాజన్న..
అదే మార్గం..అదే తీరు..

# మీకు మీ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ఉగాది పండుగ శుభాకాంక్షలు ??




ఈ ఉగాది సందర్భంగా మీ ఇంట ఆనందం ఆరోగ్యం ఐశ్వర్యం నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

మీ
గొడవర్తి రాజప్రసాద్
నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్




# ఇఫ్తార్ విందులో పాల్గొన్న అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్ గారు





అన్వేషనేత్రం ప్రతినిధి

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్ గారు వీరితోపాటు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గారు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ గారు, స్పీకర్ గడ్డం ప్రసాద్ గారు, బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ గారు మరియు ఇతర ప్రముఖులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేస్తూ, సామరస్య స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా అనిపించింది. ఈ కార్యక్రమంలో అర్చన శ్రీనివాస్ గారు, సందీప్, బాల్క వెంకట్, సాగర్, సాయి, దిలీప్, నవీన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# గ్యాస్ కొరత నివారించి పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**అమెరికా ఇజ్రాయిల్ దేశాల దౌర్జన్య యుద్ధాలకు భారత్ వ్యతిరేక ప్రకటన చేయాలి**

**పనికర కృష్ణ బహుజన**

గ్యాస్ కొరత నివారించి పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించి అమెరికా ఇజ్రాయిల్ దేశాలు దౌర్జన్యంగా యుద్ధాలకు పాల్పడడంపై భారత్ వ్యతిరేక ప్రకటన చేయాలని జై భీమ్ ఆర్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పనికర కృష్ణ బహుజన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇంకో దేశం మీద యుద్ధానికి వెళ్లే హక్కు వారికి లేదని వాళ్లు తమ దేశానికి అవసరమైన నిల్వలు ఉంచుకొని ఇరాన్ పై యుద్ధానికి వెళ్లారని తమ స్నేహితుడు అయినా మోడీకి కూడా ఈ విషయం చెప్పలేదని కాబట్టే ఇంత సంక్షోభం భారతదేశం ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరికా ఇజ్రాయిల్ దేశాలకు వ్యతిరేకంగా భారత్ మాట్లాడాలని ఆయన అన్నారు. ఒక దేశాన్ని మరొక దేశం పీడించే సాంఘిక ధర్మం అంతరిస్తేనే.. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం పరిడవిల్ల కలుగుతుంది ఆయన అన్నారు. గృహ వినియోగ సిలిండర్ పై 60 రూపాయలు వాణిజ్య సిలిండర్ పై 115 రూపాయలు పెంచటం సామాన్యులపై ఆర్థిక దాడి చేయడమేనని ఆయన అన్నారు. ఇప్పటికే అనేకసార్లు గ్యాస్ ఆయిల్ ధరలు పెంచారని మరియు కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.








# రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి






అన్వేషనేత్రం ప్రతినిధి

పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామంలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సమూహంగా ఆ పార్టీకి రాజీనామా చేసి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఘనంగా చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన ప్రముఖుల్లో కుందురు వర ప్రసాద్ రెడ్డి (సీనియర్ లీడర్), సుధాగాని యకలక్ష్మి మనోహర్ (మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ), రాసల వెంకన్న (బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు), సుధాగాని సతీష్ (బీసీ సెల్ అధ్యక్షుడు) ఉన్నారు. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకులు బొల్లంకొండ మనోహర్, సుధాగాని అంజన్న, తాండల సోమయ్య, సుధాగాని భరత్ తదితరులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలనే ఉద్దేశంతోనే ఈ నాయకులు పార్టీలో చేరారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీలో తమకు తగిన ప్రాధాన్యం లభించకపోవడంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్నారని భావించి కాంగ్రెస్ పార్టీని ఎంచుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన సేవ చేయాలని సంకల్పించుకున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్తగా చేరిన నాయకులకు స్వాగతం పలికారు. ఈ చేరికతో పోచంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు.

# ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం



అన్వేషనేత్రం ప్రతినిధి





కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి, రంగాపురం గ్రామాలలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు గ్రామాల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు, లోపాలు, పార్టీ తరపున జరిగిన వ్యూహాత్మక తప్పిదాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓటమి చెందినా అది ఒక పాఠంగా తీసుకొని భవిష్యత్తులో మరింత బలంగా ముందుకు రావాలని నాయకులకు సూచించారు. గ్రామ స్థాయిలో సమన్వయం లోపం, కార్యకర్తల మధ్య ఐక్యత లేకపోవడం, సరైన ప్రణాళిక లోపించడం వంటి అంశాలు ఓటమికి కారణమయ్యాయని పేర్కొన్నారు. ఇకపై ప్రతి నాయకుడు బాధ్యతగా వ్యవహరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. అలాగే రాబోయే ఎన్నికల్లో ఇలాంటి పొరపాట్లు మరలా జరగకుండా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించి, ప్రతి ఇంటికీ చేరుకునేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై విశ్వాసం పెంచాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరచగా, భవిష్యత్తులో ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశం నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని విశ్వాసం వ్యక్తమైంది.

# విజయవాడలో మార్చి 28,29 తేదీల్లో ఐజేయూ 11 వ ప్లీనరీ

హైదరాబాద్/ చండీఘర్, మార్చి 18:అన్వేషనేత్రం ప్రతినిధి



IJU
Indian Journalists Union

ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ 11 వ ప్లీనరీ ( మహాసభలు) మార్చి 28, 29 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడ ( అమరావతి) లో జరగనున్నట్లు ఐజేయూ అధ్యక్షులు కే.శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ జనరల్ బల్వీందర్ సింగ్ జమ్మూ , జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై ప్లీనరీ సమావేశాలను ప్రారంభిస్తారని, పలువురు కేంద్రమంత్రులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు అతిథు లుగా హాజరై సందేశాలు ఇస్తారని వారు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఐజేయూ రెండవ ప్లీనరీ సమావేశాలు 1992 లో విజయవాడలో జరిగాయనీ, తిరిగి 34 ఏళ్ల తర్వాత 11 వ ప్లీనరీ కి ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆతిథ్యం ఇస్తోందని ఆ ప్రకటనలో వివరించారు. ఈ సమావేశాలకు దేశంలోని 25 రాష్ట్రాల నుండి ఎన్నికైన ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల ఐజేయూ అనుబంధ యూనియన్ల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు , హాజరౌతారని తెలిపారు. ఈ సమావేశాల్లో దేశంలో నేడు మీడియా రంగంలో నెలకొన్న స్థితిగతులు , వృత్తిపరమైన సమస్యలు, ఇటీవల మీడియా స్వేచ్ఛకు ఎదురవుతున్న ప్రమాదాలు, సంస్థాగత విషయాలు, వంటింశాలపై చర్చలు జరుగుతాయని వారు ఆ ప్రకటనలో వివరించారు. మీడియా సంబంధిత అంశాలపై పది తీర్మానాలను ఆమోదించడంతోపాటు, వర్కింగ్ జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమ చర్యల సాధన కోసం చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణను సమావేశాలు ఖరారు చేస్తాయని ఆ ప్రకటనలో తెలిపారు. రానున్న రెండేళ్ల పదవీ కాలానికి నూతన జాతీయ కార్యవర్గ ఎన్నికలు కూడా ప్లీనరీలో జరుగుతాయని ఆ ప్రకటనలో తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) చీఫ్ పాట్రన్ గా సి.రాఘవాచారి మీడియా అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అధ్యక్షునిగా, ఎ.పి.యు.డబ్ల్యూ.జే. అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగా ఏర్పాటైన ఆహ్వానసంఘం ప్లీనరీని విజయవంతం చేయడానికి చురుగ్గా కృషి చేస్తున్నదని యూనియన్ నాయకులు ఆ ప్రకటనలో వివరించారు.

# ప్రీమియం థియేటర్




హైదరాబాద్: –అన్వేషనేత్రం ప్రతినిధి

హైదరాబాద్‌లోని ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో ఆసియాలోనే అతిపెద్ద స్క్రీన్‌లలో ఒకటైన 'పీసీఎక్స్ హెచ్‌డీఆర్ బై బార్కో' (రాజశ ఎణ= ఎఎ దీఘితీఎశీ) ప్రీమియం థియేటర్‌ను ప్రారంభించడం సంతోషకరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు తెలిపారు. అత్యాధునిక 4ఖ లేజర్ ప్రొజెక్షన్ మరియు లైట్‌స్టీరింగ్ టెక్నాలజీతో కూడిన ఈ థియేటర్ ద్వారా ప్రేక్షకులకు మునుపెన్నడూ లేని విధంగా అత్యుత్తమ దృశ్య ప్రకాశం (హై బ్రైట్‌నెస్) మరియు శబ్ద అనుభూతి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఎప్పుడూ ముందుండే ప్రసాద్ మల్టీప్లెక్స్ యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు.. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు మరియు రమేష్ ప్రసాద్ పాల్గొన్నారు..




# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోం శాఖ మంత్రి దేవేందర్ గౌడ్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.




పదవులు మారవచ్చు... కాలం మారవచ్చు...ఇప్పుడు పదవులు లేకపోవచ్చు కానీ వ్యక్తిత్వం, సేవా భావం, నిబద్ధత --- ఇవే నిజమైన ఔన్నత్యానికి సూచికలు. సమాజానికి అందించిన సేవలు, విలువలతో నడిచిన నాయకత్వం ఎప్పటికీ గుర్తుండిపోతాయి. వారికీ ఆరోగ్యం, ఆనందం, దీర్ఘాయుష్షు కలగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.






# శాసన సభ ఆవరణ లో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గార్లకు ఉగాది పండుగ సందర్భంగా మట్టి పాత్రలు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్





అన్వేషనేత్రం ప్రతినిధి

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ పురస్కరించుకొని "మట్టి పాత్రలు వాడండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి – కుల వృత్తులను ప్రోత్సహించండి" నినాదంతో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గార్లకు ఉగాది మట్టి పాత్రలను మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేశారు.. అందులో ఉగాది పండగ కి ఉపయోగపడే మట్టి కుండా, గ్లాస్ లు , జగ్గు ,బౌల్, షడ్రుచులు ఉండే మామిడి కాయలు , వేప పువ్వు , బెల్లం , చింతపండు ,కారం వస్తువులు ఉగాది కిట్ లో అందజేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రజలకు పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రకృతిని కాపాడడానికి, పర్యావరణాన్ని రక్షించడానికి మట్టి పాత్రలు ఉపయోగించాలని , ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. మన సంస్కృతి సంప్రదాయాలకు పండగలతో మట్టి పాత్రలు అనువైనవని మంత్రి పొన్నం ప్రభాకర్ మట్టి పాత్రలు వినియోగాన్ని పెంచి కుల వృత్తులను కాపాడడానికి అందజేశారని వారు పేర్కొన్నారు. మట్టి పాత్రలు వాడకం తరతరాల సంప్రదాయం.. దీని వల్ల ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయనీ ఉగాది సందర్భంగా మట్టి పాత్రలు వాడండి ,కుల వృత్తులను కాపాడండి .. ఆరోగ్యాన్ని రక్షించుకోండి అనే నినాదంతో పండగ జరుపుకోవాలని సూచించారు.

## మీకు కూడా మీ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ఉగాది పండుగ శుభాకాంక్షలు ??

ఈ ఉగాది సందర్భంగా మీ ఇంట ఆనందం ఆరోగ్యం ఐశ్వర్యం నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

మీ

వేముల వీరేశం ఎమ్మెల్యే నకిరేకల్ నియోజకవర్గం

# తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపై దాడి చేసిన వారిని కఠిన చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా నగర అధ్యక్షుడు మల్లమారి సుధాకర్ మాదిగ తుంగపర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ నగర అధ్యక్షుడు మల్లమారి సుధాకర్ మాదిగ డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ మేడి పాపన్న మాదిగ గారు ఆదేశాలు మేరకు ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు మల్ల మారి సుధాకర్ గారు మాట్లాడుతూ హైదరాబాద్ బోడుప్పల్లో ఉన్న ఎమ్మెల్యే మందుల సామెల్ గారి ఇంటిపైన ఆయన అసెంబ్లీకి వెళ్లే సమయాన్ని గమనించి కొందరు వ్యక్తులు కోడిగుడ్లు మరియు టమాటాలు రాళ్లతో ఇంటిలో ఉన్న వారికి భయభ్రాంతులకు గురి చేశారు ఈ దాడికి బిజెపి కేంద్ర సహాయక మంత్రి అయినా బండి సంజయ్ మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నైతిక బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు హిందూ మతం పేరుతో దళితులపై ఏ గ్రంథంలో రాయబడి ఉందని బండి





సంజయ్ సమాధానం చెప్పాలి ప్రశ్నించారు తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే దళిత సంఘాలు తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు ఎమ్మెల్యే మందుల సామిల్ గారిపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాలిచ్చారు బిజెపి కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఎమ్మెల్యే గారికి క్షమాపణ చెప్పాలి చెప్పకపోతే ఈ ఘటనను దళిత వర్గాల అవమానంగా పరిగణించి ఎమ్మార్పీఎస్ తరపున కార్యచరణ చేపడుతామని హెచ్చరించారు దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్య తీసుకోవాలని క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ నగర అధ్యక్షులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు జై మాదిగ జై జై మాదిగ



# ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ...


అన్వేషనేత్రం ప్రతినిధి .

ఎమ్మెల్యే శ్రీ మందుల సామిల్ గారు ఇంటి మీద దౌర్జన్యం చేసి రాళ్లు విసిరిన టమోటాలు విసిరిన వారిపై కఠిన చర్య తీసుకోవాలని ఖమ్మం జిల్లాలోని అంబేద్కర్ భవనంలో ఈరోజు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఖమ్మం జిల్లా ఇన్చార్జి.. మాట్లాడుతూ దళిత ఎమ్మెల్యే పై అతి ఘోరంగా ఇంటిపై దౌర్జన్యం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. ఏ దళిత ఎమ్మెల్యే పైన దౌర్జన్యం చేసిన ఎమ్మార్పీఎస్ టీఎస్ తరపున వదిలి పెట్టేది లేదు కొంతమంది వ్యక్తులు ఎమ్మెల్యే ఇంటిపై కోడిగుడ్లు రాళ్లతో దాడి చేసి ఉన్న ఆడవాళ్లను భయభ్రాంతులకు గురిచేసిన ఏ ఉన్నతస్థాయి నాయకులైన వదిలి పెట్టేది లేదు ఇంటి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్.వి.ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఖమ్మం జిల్లా ఇన్చార్జి... జిల్లా అధ్యక్షుడు హెచ్ వెంకటేశ్వర్లు మాదిగ జిల్లా నాయకులు కొత్తపల్లి నరసింహ మాదిగ సీనియర్ నాయకులు భద్రయ్య మాదిగ మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి మాదిగ తదితరులు పాల్గొన్నారు



# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు భారీ ఏర్పాట్లు

90 లక్షల టన్నుల కొనుగోలే లక్ష్యంగా ప్రణాళిక
రాష్ట్రవ్యాప్తంగా 8,251 కొనుగోలు కేంద్రాలు
రైతులకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు
పారదర్శక కొనుగోళ్లు, తక్షణ చెల్లింపులు
యాసంగి కొనుగోళ్లపై నిర్వహించిన సమీక్షలు
మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు









RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట





## హర్షిత్ రాణా ఈ ఏడాది ఐపీఎల్ నుంచి అవుట్!?

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి మరికొద్ది రోజులే సమయం ఉన్న వేళ, కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) జట్టుకు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఈ ఏడాది ఐపీఎల్ నుంచి దాదాపుగా తప్పుకున్నట్లే కనిపిస్తోంది. ఇటీవల జరిగిన బీసీసీఐ నమన్ అవార్డ్స్ 2026 వేడుకలో హర్షిత్ కనిపించిన తీరు క్రికెట్ అభిమానులను కలిచివేసింది. అతను నడవలేక రెండు కర్రల సాయంతో వేదిక వద్దకు రావడం అందరినీ ఆందోళనకు గురిచేసింది. గత సీజన్ ఛాంపియన్ కేకేఆర్ జట్టులో కీలక పాత్ర పోషించిన ఈ యువ బౌలర్ లేకపోవడం జట్టుకు పెద్ద లోటుగా మారనుంది. హర్షిత్ రాణాకు మోకాలికి తీవ్రమైన గాయం కావడమే దీనికి కారణం. 2026 టీ20 వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అతను గాయపడ్డాడు. ఈ గాయం కారణంగానే అతను వరల్డ్ కప్ జట్టు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది, అతని స్థానంలో మొహమ్మద్ సిరాజ్ జట్టులోకి వచ్చాడు. ఫిబ్రవరి 9, 2026న ముంబైలోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో హర్షిత్ కు మోకాలి శస్త్రచికిత్స జరిగింది.



## ఇక ఐసీసీ ట్రోఫీలను దొంగతనం చేయాలా?

### తీవ్ర నిరాశలో మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్

పాకిస్థాన్ క్రికెట్ రోజురోజుకూ పతనం అవుతోంది. ఇటీవల టీ20 వరల్డ్?కప్?లో సెమీఫైనల్?కు చేరడంలో విఫలమైన పాక్, తాజాగా బంగ్లాదేశ్?తో వన్డే సిరీస్?ను కోల్పోయింది. దీంతో పాక్ అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ క్రమంలో సిరీస్ ఓటమిపై పాక్? మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ సొంత జట్టుపైనే తీవ్ర స్థాయిలో మండిపడ్డాడు. పాకిస్థాన్ క్రికెట్ పూర్తిగా పతనం అవుతుందని, ఇది ఇలాగే కొనసాగితే నెదర్లాండ్స్?పైనా ఓటమి ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని విమర్శించాడు. కనీసం ద్వైపాక్షిక సిరీస్?లు నెగ్గకపోతే ఐసీసీ ట్రోఫీలు ఎలా గెలిచేదంటూ ఫైర్ అయ్యాడు. బంగ్లాతో పాక్? సిరీస్? కోల్పోయిన తర్వాత కమ్రాన్ అక్మల్ ఓ షో లో మాట్లాడుతూ తీవ్ర అసహనానికి గురయ్యాడు. 'పాకిస్థాన్ క్రికెట్ రోజురోజుకూ నాశనం అవుతోంది. వరుసగా సిరీస్?లు ఓడిపోతున్నాం. అయినప్పటికీ పాక్? క్రికెట్ బోర్డు లో మాత్రం ఎవరిపైనా వేటు పడకపోవడం విస్మయం కలిగిస్తోంది. పాకిస్థాన్ క్రికెట్ గురించి ఒక్కసారి ఆలోచించండి. మనం ఏ స్థాయికి దిగజారిపోయామో గమనించండి. పాక్?తో మూడు వన్డేల సిరీస్ ఆడే అవకాశం దక్కితే, మనల్ని ఓడించి తాము కూడా 'టెస్ట్ హోదా' సాధించవచ్చని నెదర్లాండ్స్ జట్టు కూడా ఆలోచిస్తుందేమో. మన ఆటను ఒక కామెడీగా మార్చేశారు. ఎవరికి కూడా ఏమాత్రం పట్టింపు లేదు' 'రీసెంట్?గా బంగ్లాదేశ్?తో మ్యాచ్?లో ఎలాంటి ప్రయోగాలు చేశారు? అది బ్యాటింగ్?కు అనుకూలించే పిచ్. అలాంటిది టాస్ నెగ్గితే బ్యాటింగ్ కాకుండా, బౌలింగ్ ఎందుకు తీసుకున్నారు? నిజానికి బంగ్లా 350ం స్కోర్ చేయాల్సింది. కానీ చివర్లో లిట్టన్ దాస్ నెమ్మదిగా ఆడడం వల్ల 290 వద్దే ఆగిపోయింది. ఇది సిరీస్?ను డిసైడ్ చేసే మ్యాచ్. ద్వైపాక్షిక సిరీస్?ల్లోనే విజయం సాధించలేనప్పుడు, ఐసీసీ ఈవెంట్ల కోసం ఎలాంటి ప్రణాళికలు రచిస్తున్నారు. కొంపదీసి ఐసీసీ ట్రోఫీని దొంగిలించాలని ప్లాన్స్ చేస్తున్నారా?' అని అక్మల్ ఫైర్ అయ్యాడు. కాగా, మూడు వన్డే సిరీస్? కోసం పాకిస్థాన్? రీసెంట్?గా బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లింది. ఈ సిరీస్?లో తొలి వన్డేలో ఆతిథ్య బంగ్లా నెగ్గగా, రెండో మ్యాచ్?లో పాకిస్థాన్ విజయం సాధించింది.

## సంజూ శాంసన్ అత్యంత ప్రమాద కరమైన ఆటగాడు

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ 2026 ం20 ప్రపంచకప్‌లో టీమిండియాకు అత్యంత ప్రమాదకరమైన ఆటగాడిగా ఓపెనర్ సంజూ శాంసన్‌ను అభివర్ణించారు. సంజూ శాంసన్ తనదైన రోజున పవర్ ప్లేలో ప్రత్యర్థి జట్ల నుంచి మ్యాచ్‌ను లాగేసుకోగలడని గంభీర్ అన్నాడు. ఇండియా మూడోసారి ం20 ప్రపంచకప్ నెగ్గడంలో సంజు కీలక పాత్ర పోషించాడని, అతని బ్యాట్ పవర్ పట్ల తమకు ఎప్పుడూ అనుమానం లేదని గంభీర్ ప్రశంసలు కురిపించాడు. తొలి ఆరు ఓవర్లలోనే జట్టుని గెలిపించే సత్తా సంజుకు ఉందని గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. వరల్డ్ కప్ తుది జట్టులో ముగ్గురు లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఉన్నప్పటికీ, కేవలం కాంబినేషన్ మార్చడం కోసం కాకుండా జట్టులో మరింత దూకుడు పెంచేందుకే శాంసన్‌ను ఎంపిక చేశామని ఆయన తెలిపారు. గత ఏడాదిన్నర కాలంగా జట్టులో వీలైనంత దూకుడుగా ఆడాలనే సిద్ధాంతంతో ఉన్నామని గంభీర్ పేర్కొన్నారు. అందుకే ఆఫ్ స్పిన్నర్‌కు కౌంటర్ ఇచ్చేందుకు కాకుండా, టాప్ ఆర్డర్ పవర్ పెంచేందుకు, పవర్ ప్లేలో మరింత దూకుడుగా ఆడేందుకే సంజును ఓపెనర్‌గా దింపామన్నారు. ఒక్కొక్కసారి సంజు జోరు మొదలైతే, ఆరు ఓవర్లలోనే మ్యాచ్‌ను నిలబెట్టగలడని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సంజు మెరుపు బ్యాటింగ్ శైలిపై తమకు ఎలాంటి సందేహాలు లేవని, అతను ఏం చేయగలడో తమకు బాగా తెలుసని గంభీర్ తెలిపారు. టాప్ ఆర్డర్‌లో చెలరేగిపోయే మరో బ్యాటర్ ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో నాకౌట్ సమయంలో శాంసన్‌ను తీసుకొచ్చామని గంభీర్ స్పష్టం చేశాడు. ఈ వ్యాఖ్యలు ఢిల్లీలోని ఐసీసీ వార్షిక అవార్డుల వేడుక కార్యక్రమంలో గౌతమ్ గంభీర్ చెప్పకొచ్చాడు.


RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## ఆస్కార్‌లో ధర్మేంద్ర, కోటలకు నివాళి

అద్భుతమైన నటనతో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. గతేడాదిలో తుదిశ్వాస విడిచిన నటీనటులకు ఆస్కార్ నివాళులర్పించింది. లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 98వ ఆస్కార్ అవార్డుల వేడుకలో ప్రపంచవ్యాప్తంగా సినీరంగం కోసం కృషి చేసిన గొప్ప కళాకారులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా హాలీవుడ్ ప్రముఖులతో పాటు భారతీయ సినిమా నుంచి ధర్మేంద్ర, మనోజ్ కుమార్, బి.సరోజాదేవి, కోట శ్రీనివాసరావు వంటి దిగ్గజాల పేర్లను అకాడమీ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా పొందుపరిచింది. ఆస్కార్ వేడుక ప్రారంభంలో గతేడాది మరణించిన హాలీవుడ్ ప్రముఖులకు నివాళులర్పిస్తూ వీడియోను ప్రదర్శించారు. వారిని స్మరించుకుంటూ వారితో ఉన్న జ్ఞాపకాల గురించి కొందరు వేదికపై మాట్లాడారు. అయితే, ఆ వీడియోలో ధర్మేంద్రను చూపించకపోవడంతో అభిమానులు అసహనం వ్యక్తంచేస్తూ ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. సమయాభావం వల్ల వీడియోలో కొందరినే చూపారని.. ఆ తర్వాత అందరి పేర్లను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారని హాలీవుడ్ మీడియా పేర్కొంది. 89 ఏళ్ల వయసులో గతేడాది నవంబర్ 24న ధర్మేంద్ర తుదిశ్వాస విడిచారు. సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్రం పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఇక 40 ఏళ్ల సుదీర్ఘ సినీ కెరీర్ కలిగిన కోట శ్రీనివాసరావు గతేడాది జులై 13న మరణించిన విషయం తెలిసిందే.




## ఉస్తాద్‌లో..తొలిప్రేమ నాటి పాట రీమిక్స్

పవన్ కల్యాణ్ కెరీర్‌లో ల్యాండ్ మార్క్ మూవీ తొలిప్రేమ. ఈ సినిమాలోని ప్రతీ సీన్ కూడా మూవీ లవర్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక పాటలైతే సూపర్ హిట్ ఆల్బమ్స్‌లో ఒకటిగా నిలిచిపోతాయి. ఇప్పటికీ మ్యూజిక్ లవర్స్ ఈ సాంగ్స్‌ను చాలా ఫ్రెష్‌గా తెగ ఎంజాయ్ చేస్తుంటారు. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ మార్చి 19న ఉగాది కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుందని తెలిసిందే. ఉస్తాద్ భగత్ సింగ్‌లో మళ్లీ తొలి ప్రేమలోని ఈ మనసే సాంగ్‌ను రీక్రియేట్ చేసినట్టు పవన్ కల్యాణ్ అభిమానులకు సర్‌ప్రైజ్ అప్‌డేట్ అందించాడు. ఈ సాంగ్ పవన్ కల్యాణ్, శ్రీలీలపై ఉండబోతుండగా.. అభిమానులు, మూవీ లవర్స్‌ను ఎక్షయిటింగ్‌కు లోను చేస్తుంది ఉస్తాద్ భగత్ సింగ్‌గా మాస్ అప్పీల్‌లో కనిపించబోయే పవన్ కల్యాణ్.. మరోసారి తొలిప్రేమలో లవర్‌బాయ్‌లా ఎలా కనిపిస్తాడోనంటూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు అభిమానులు. ఇక రీక్రియేట్ చేయబోతున్న పాటలో శ్రీలీల తొలిప్రేమ హీరోయిన్ కీర్తిరెడ్డిని మరిచిపోయేలా చేస్తుందో లేదో చూడాలి. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రంలో రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. పార్థీబన్ విలన్‌గా నటిస్తుండగా.. గౌతమి, కేఎస్ రవికుమార్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి దేవీ శ్రీ ప్రసాద్ పాటలు కంపోజ్ చేస్తుండగా.. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వర్క్ ఎస్ థమన్ చేస్తున్నాడు.

## ఆస్కార్‌లో మెరిసిన ఈషా అంబానీ

సినీ రంగ ప్రతిష్టాత్మక వేడుక 'ఆస్కార్ 2026' అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ తనయ ఈషా అంబానీ సందడి చేశారు. వింటేజ్ వాలెంటినో గౌన్‌లో రెడ్ కార్పెట్‌పై మెరిశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. తన భర్త ఆనంద్ పిరమాల్‌తో కలిసి ఈషా అంబానీ ఆస్కార్ వేడుకకు హాజరయ్యారు. ఈషా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఈవెంట్‌కు ముందు ఈషా అంబానీ అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ మ్యూజియంతో నీతా ముకేశ్ అంబానీ కల్చర్ సెంటర్ కలిసి పనిచేసే అంశాన్ని ఆమె చర్చించినట్లు సమాచారం. భారతీయ సంస్కృతిని అంతర్జాతీయ వేదికపై ప్రతిబింబించడంతో పాటు ఇండియన్ సినిమాకు మరింత గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఈషా అంబానీ ఈ వేడుకలో పాల్గొన్నారు. ఆస్కార్ అవార్డుల కార్యక్రమంలో ఈషా పాల్గొనడం ఇదే తొలిసారి. ఆ మధ్య ఈమె మెట్ గాలాలో సందడి చేసిన సంగతి తెలిసిందే

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434